జగపతి స్టాఫ్ ఎంటర్‌ప్రైజెస్

పిచ్చిమారాజు

దర్శకుడు

ఈస్ట్‌మన్ కలర్

వి.బి.రాజేంద్రప్రసాద్ ఎం.ఎ.



నిర్మాతలు:

పి.ఎస్.రెడ్డి

ఎస్.ఎస్. రామమూర్తి

ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణ పిక్చర్స్ అన్నపూర్ణ ఫిలింస్ లిమిటెడ్

— తారాగణం —

శోభన్‌బాబు B. Sc. - మంజుల

అంజలీదేవి, రాజబాబు

ఎస్. వరలక్ష్మి, అల్లు రామలింగయ్య

రావు గోపాలరావు, జయమాలిని

ధూళిపాళ, హలం, విజయబాల, ముక్కామల

సాక్షి రంగారావు, కె. వి. చలం

పి. జె. శర్మ, ఆనందమోహన్, చలపతిరావు

అశోక్‌కుమార్, జి. ఎస్. స్వామి

ఎన్. వి. యస్. శర్మ

చంద్రరాజు

ప్రొడ్యూసర్స్ :

పి. ఎస్. రెడ్డి, ఎన్. ఎస్. రామమూర్తి

దర్శకుడు :

వి. బి. రాజేంద్రప్రసాద్ B. Sc.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : అన్నపూర్ణ పిక్చర్సు

అన్నపూర్ణ ఫిలింస్ రిలీజ్

◯ పాటలు ◯

పాట 1 — రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సింగి : సింగినాదం జీలకర్రరో
అసలు సంగతేమొ గుండుసున్నరో

గోపి : సింగినాధం జీలకర్రలే
మన సంగతంత నిండు కుండలే

సింగి : ఆకు తోటకాడ నన్ను ఆకలిగా చూశావు
చీకటదేదాక చూసు చెట్టులా నిలిచావు
ఎట్టాగా.... ఏగేది సీతోటి
ఏం చేయమంటావురో చూపుతోటి

గోపి : ఆకు తోటలో ఎట్టా బంతిపువ్వు పూచెవనీ
అమావాస చీకట్లో జాబిల్లెట్ట వచ్చెననీ
చూస్తుండిపోయానే.... నీ వైపు
నీ చూపుల్లో వున్నదే – ఆ కైపు ॥సింగి॥

గోపి : జొన్న చేను బాగుంది రమ్మంటె వచ్చాను
మంచె దించమంటె నీ మొలపట్టి దించాను
నా వైపు చూశావు జాబిల్లె
నవ్వేసి వెళ్ళావు మెరుపల్లె

సింగి : కంకి చూచైన నీకు కొత్త పుట్టువనుకున్నా
నడుం పట్టినపుడైనా నలిగి పోతాననుకున్నా
నరాల్లో పులుపులేని చిన్నోడా
నవ్వకేం చేసేది పిచ్చోడా ॥సింగి॥

పాట 2

రచన : ఆత్రేయ

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

గోపి : చర్ - బొప్పాయ్ గుండూ
నిక్కి నిక్కి చూశావో
నీ డొక్క చించుతారో
డోలు కడతారో -

ఈగను మింగే కప్పుంది
కప్పను మింగే పాముంది
పామును తన్నుకు పోయేటందుకు
గద్ద ఎప్పుడూ ఎగురుతు ఉంది
ఈ పరమ రహస్యం తెలియకపోతే
కుక్క కాటుకు చెప్పుదెబ్బరోయ్
చడు గుడు చడు గుడు ॥నిక్కి॥

నీ అబ్బ చచ్చినాడు - వాడబ్బ చచ్చినాడూ
ఎవడూ ఏదీ పోతూ పోతూ కట్టుకు పోలేడూ
బ్రతికేవాడికి చావుందీ - చచ్చేవాడికి బ్రతుకుందీ
చచ్చినవాడు బ్రతికినవాడు - చేరేచోటు ఒకటుందీ
ఈ పరమ రహస్యం తెలియకపోతే
కుక్క కాటుకు చెప్పుదెబ్బరోయ్
చడు గుడు చడు గుడు ॥నిక్కి॥

చేనును మేసే కంచుందీ - కంచెను నరికే కత్తుందీ
కత్తులు నూరే కసాయివాణ్ణి - చితుగ దంచే చెయ్యుందీ
ఈ పరమ రహస్యం తెలియకపోతే
కుక్క కాటుకు చెప్పుదెబ్బరోయ్
చడు గుడు చడు గుడు ॥నిక్కి॥

పాట 3

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

రాధ : ఓ కుర్రవాడా - వెర్రివాడా
ఎందుకిలా - నువ్వెందుకిలా
నన్నొదిలి యిలా పారిపోతావు

గోపి : ఓ కుర్రదానా - వెర్రిదానా
ఎందుకిలా - నువ్వెందుకిలా
నన్నొదలకిలా తరుముకొస్తావూ -

గోపి : నేలకు నింగికి కలవదమ్మా
నీకు నాకు పొత్తెపుడు కుదరదమ్మా

రాధ : నింగిలోని వెన్నెలంత నేలకే సొంతము
నీకూ నాకూ ఉన్నది అదే బంధము ॥ఓ కుర్రదానా॥

రాధ : చల్లగాలి ఊరుకోదూ - పిల్ల మనసు ఓర్చుకోదూగా

గోపి : ఓర్చుకోనీ పిల్లదాన్ని ఓపలేను ఆపలేను
ఏం చేయమంటావు నన్ను

రాధ : నన్నేలా వదలమంటావు నిన్ను ॥ఓ కుర్రవాడా॥

గోపి : అందాలతో నాకు బంధాలు వేయకు
పిచ్చివాణ్ణి మరీ మరీ రెచ్చగొట్టకు

రాధ : రెచ్చితే పిచ్చి ఎంతో ముచ్చటగ ఉంటుంది
ముచ్చటైన కౌగిట్లో పిచ్చి కుదిరిపోతుంది ॥ఓ కుర్రదానా॥
॥ఓ కుర్రవాడా॥

పాట 4

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

రాధ : ఎలుక తోలు తెచ్చి ఏడాది ఉతికినా
అయ్యో కుక్కతోకపట్టి గోదావరి ఈదినా
ఏమిఫలము రామరామా – ఏళ్వాలి రామరామా

ఇద్దరు : అయ్యో రామరామా రామరామా

రాధ : పాలతో కడిగినా బొగ్గు తెల్లగరాదు
పూలతో కలిసినా నార పువ్వాయిపోదు

గోపి : బొగ్గు మారీ మారి రత్నమవుతుందీ
పూవు వాసన కాస్త నారకొస్తుందీ – ॥ఎలుక॥

రాధ : మతిలేని వాడికీ పసిపిల్లవాడికీ
మట్టి బొమ్మిచ్చినా మనసిచ్చినా ఒకటే

గోపి : మనిషికీ బొమ్మకూ మనసొకటె తేడా
అది తెలియనప్పుడు బ్రతుకే బొమ్మల ఆటా ॥ఏమి॥

గోపి : కళ్ళలోని ఎరుపు కోపాని కర్థమా
కన్నె మనసున ఉన్న తాపాని కర్థమా

రాధ : ఎరుపు జీరల కళ్ళు వలపుటద్దాలు
కలిపి చూస్తేకాని తెలియవర్థాలు ॥ఏమి॥

పాట 5

రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఆమె : కొత్త పిచ్చోడూ పొద్దెరగడు
కొంగులాగీ – లొంగదీసి
కొంప ముంచేట్టు ఉన్నాడు

అతడు : కొత్త పిచ్చోడూ పొద్దెరగడు
కొంగులాగి – లోంగదీసి
కోప ముంచెట్టే ఉన్నాడు –

ఆమె : హద్దు, హద్దంటే – అది
వద్దువద్దంటూ వస్తాడు
వద్దు వద్దంటే – ఒక
ముద్దు ముద్దంటూ ఇస్తాడు

అతడు : హద్దు చూశావో – నీ
ముద్దు మనసిచ్చినప్పుడు
ఒద్దికయ్యాక – ఇది
పొద్దు కాదంటే ఊరుకోడు ॥కొత్త॥

అతడు : పిచ్చి కుదిరింది – ఇక
పెళ్ళి కావాలి అన్నాడు
పెళ్ళి కుదిరింది
సరికొత్త పిచ్చోడు అయ్యాడు

ఆమె : చూడు చూడంటె
కళ్ళు మూసుకున్నాడు అప్పుడు
చూడ వద్దంటే
కన్నుగీటి పిలిచాడు ఇప్పుడు ॥కొత్త॥

ఆమె : పట్టపగలంటె జడుపేల దరిచేరమంటాడు
బిట్టబయలంటె నా పైట తెరమరుగు చేస్తాడు

అతడు : నీ పగలు చూస్తుంటె – యీ పగలె రేయల్లె తోస్తుంట
మాట ఏదైనా అది మనసు గుట్టంతా చెపుతుందీ

పాట 6

రచన : ఆత్రేయ
పాడినవారు : పి. సుశీల

డాన్సర్

బిందు : ఆ గుట్టు-ఈగుట్టు-పై గుట్టు లో గుట్టు పెరుమాళ్ళ కెరుకరో

బిందు : నాపట్టు-నాగుట్టు నాతోటి జతకట్టు మొనగాళ్ళ కెరుకరో
కుర్రదాని గుండెలో దూరలేవు
దూరినా గుట్టంతా దోచలేవు - ॥ఆ గుట్టు

ఆడదాని వయసు చూసీ - అయ్యయ్యో - ఆశపడకు
దాని మనసేంటో తెలుసుకోకా - అమ్మమ్మా - ఆడుకోకు
తాగు - తాగించు; నిషా - ఎక్కించు
మజా - చూపించు; ఖుషీ - చేయించు; - ఏం చేశినా
ఆడుకున్న కాసేపే గమ్మత్తురో -
ఆపైన నీ ఆటే గల్లంతురో - ॥ఆ గుట్టు॥

ఎంతెంత మగధీరులో
మీసాలు దువ్వినారు
దీని అంతు తేల్చుకుందామనీ
వేషాలు మార్చినారు
మధువు పోశాను - పెదవి కలిపాను
వగలు పోయాను - శెగలు లేపాను - ఏం చేసినా
వంగతోటకాడ మాత్రం బావ కాదురోయ్
పందెమేసి ఎవ్వడూ నిలువ లేదురోయ్ ॥ఆ గుట్టు॥

సాంకేతిక నిపుణులు

మాటలు	సత్యానంద్
పాటలు	ఆచార్య ఆత్రేయ
సంగీతం	కె. వి. మహదేవన్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	యస్. వెంకటరత్నం, W. I. C. A.
కళా దర్శకత్వం	యస్. కృష్ణారావు
కెమేరామన్	ఓ. ప్రభాకర్
ఎడిటింగ్	ఎ. సంజీవ్, A. F. E.
నృత్యాలు	బి. హీరాలాల్
నేపధ్యం	పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రమణ్యం
మేకప్	యస్. పి. రాజశేఖర్, అప్పారావు రామదాసు, పోతరాజు, కృష్ణ
హెయిర్ స్టయిల్స్	రవి, రాము, సుబ్బారావు
స్టంట్స్	యమ్. యస్. దాస్
స్టిల్స్	జైహింద్ సత్యం
స్టుడియో	వాహిని
ప్రాసెసింగ్	ఫిల్మ్ సెంటర్
మేనేజర్	కె. చంద్రశేఖర్
ప్రొడక్షన్ మేనేజర్	మహమ్మద్ ఉస్మాన్
అసోసియేటెడ్ డైరెక్టర్	భీమేశ్వరరావు
అసిస్టెంట్ డైరెక్టర్స్	కె. ధర్మరాజు, కె. శేషశాయిబాబు
పబ్లిసిటీ	అల్పన
ప్రెస్ పబ్లిసిటీ	అన్నపూర్ణా ఎడ్వర్టయిజర్స్

శ్రీ పద్మనాభ, విజయవాడ-3



జగపతి స్టాఫ్ ఎంటర్‌ప్రైజెస్
పిచ్చిమారాజు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకుడు వి.బి.రాజేంద్రప్రసాద్...